విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఇండియా కూటమి గెలిస్తేనే ఏపీకి మోక్షం

మోదుమూడి రామారావు

విశాలాంధ్ర-మచిలీపట్నం: మన రాష్ట్ర అభివృద్ధి కోసం ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విలువలను కాలరాస్తుందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని, దానివల్ల అన్నదమ్ములు లాంటి హిందూ ముస్లింల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయని, బీజేపీని గద్దెదించేందుకు దేశంలోనీ అన్ని పార్టీలు కలిసి ఇండియా కూటమి ఏర్పడ్డాయని అన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో సీపీఐకి 8 అసెంబ్లీ సీట్లు ఒక ఎంపీ సీటు, సిపిఎం పార్టీకి 8 అసెంబ్లీ సీట్లు రెండు ఎంపీ సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. మన వైఎస్ఆర్సిపి ఎంపీలు గాని, టిడిపి ఎంపీలు గాని మన రాష్ట్ర ప్రత్యేక హెూదా కోసం అడిగిన దాఖలాలు లేవని ఆయన దుయ్యబట్టారు. ఇండియా కూటమిలో భాగంగా మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా అబ్దుల్ మతిన్ ఎన్నుకోవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఇండియా కూటమి అభ్యర్థి అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ భారతదేశంలో జరిగే ఈ ఎన్నికలు ఒక చారిత్రాత్మకంగా నిలిచిపోతాయని అన్నారు. మన ఆంధ్ర రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం ప్రత్యేక హెూదా ఇవ్వలేదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి రాక్షస పాలన సాగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ దగ్గర జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు పొత్తుగా మారితే, వైఎస్ఆర్ సీపీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి తొత్తుగా మారాడని ఆయన దుయ్య బట్టారు. వీరి వల్ల ప్రత్యేక హెూదా రాకపోగా మన రాష్ట్రం సర్వనాశనం అయిపోతుందని, కూటమిలో ఉన్న ప్రతి అభ్యర్థిని గెలిపించు కోవాలని ఆయన కోరారు. సిపిఎం నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని దేశాన్ని హిందూ ముస్లిం అంటూ బిజెపి ప్రభుత్వం విడదీసి పరిపాలిస్తుందని అన్నారు. ఇప్పటివరకు మనదేశంలో అనేక పరిశ్రమలు మూతపడి 15 లక్షలు మంది ఉద్యోగాలు పోయి అయోమయ పరిస్థితిలో ఉన్నారని వెల్లడించారు. ముఖ్యంగా మన మచిలీపట్నంలో మంచినీళ్లు సరఫరా సక్రమంగా జరగడం లేదని మా ప్రభుత్వ వస్తే ఆంధ్ర జాతీయ కళాశాల భూములు పేదలకు పంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సిపిఐ నాయకులు మోదుమూడి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్, చీలు కోటి ప్రసాద్, కుమారి, రాజీనా బేగం, బోరా సుబ్రహ్మణ్యం, సిహెచ్ జై రావు తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు జలకళ

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల రెండో వారంలో పంట కాలవలకునీరు విడుదల కావడంతో గ్రామాలలోని మంచినీటి చెరువులకు జలకళ వచ్చేసింది. వేసవిలో గ్రామాలలో దాహార్తి కోసం ప్రజలు ఎదురుచూపులు చూడరాదనే లక్ష్యంతో ఈ నెల మొదటి వారంలో బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ బాలాజీ చెరువులకు మంచినీరు సరఫరాపై దృష్టి సారించారు. దీనితో అధికారులు తీసుకున్న నిర్ణయంతో సకాలంలో చెరువులకు నీళ్లు రావడం కాకుండా పంట కాలవలలో సైతం నీరు పుష్కలంగా కొనసాగుతోంది. ఈ దశలో ఇటు మనుషులకు, అటు మూగజీవాలకు సైతం తాగునీరు అందుబాటులోకి రావడంతో ప్రస్తుతానికి వేసవికాలంలో దాహార్తి కొరత తీరింది. మొవ్వ మండలంలోని మంత్రి పాలెం శివారు మాకులవానిపాలెంలో, పద్దరాయుడు తోటలో ఒక్కొక్క చెరువు, కాజలోని రెండు చెరువులలో వీరంకి నీటిపారుదల శాఖలోని భీమ నది, మేడూరు చానల్స్ తో పాటు నీటిపారుదల శాఖ నిడుమోలు సెక్షన్లోని మేనేజర్ మెయిన్, లెఫ్ట్, రైట్ కాలవల ద్వారా చెరువులకు నీరు సరఫరా కావటమేకాకుండా మిగిలిన గ్రామాలకు కూడా పశువులకు నీరు అందుబాటులో చేరింది.

పూడికతీతలో పాల్గొన్న కూలీలు

విశాలాంధ్ర-కూచిపూడి: మువ్వ మండలంలోని 21 గ్రామాలలో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ఉపాధి పనుల ద్వారా 5400 మంది కూలీలకు ఉపాధి కల్పించారు. అలాగే వీరందరూ 172 పనులలో పాల్గొని పంటబోదుల పూడిక పనులు, మురుగు కాలవ పూడిక పనులు నిర్వహించారు. కూలీలకు ఓఆర్ఎస్ ద్రావణ ప్యాకెట్లు, పనుల నిర్వహణ వద్ద పరదాలతో నీడ ఏర్పాటు చేసినట్లు ఏపీవో కే లక్ష్మిరెడ్డి వెల్లడించారు.

శ్రీరామమూర్తికి కాంగ్రెస్ బి ఫారం

విశాలాంధ్ర-అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నుంచి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అందె శ్రీరామమూర్తి బిఫారం అందుకున్నారు. శ్రీరామమూర్తిని ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అవనిగడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో కర్నూలులో శుక్రవారం శ్రీరామమూర్తి బిఫారం అందుకున్నారు. బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమ్మెట బాబు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-పెడన : పెడన అసెంబ్లీ నియోజకవర్గం తరపున మొదటి నామినేషన్ దాఖలు అయింది. 74వ పెడన అసెంబ్లీ నియోజకవర్గం నుండి జనసేన నాయకుడు సమ్మెట వెంకన్న బాబు తండ్రి నాగేశ్వరరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆయన తన స్వగ్రామమైన బల్లిపర్రు గ్రామం నుండి తన అనుచరులతో ర్యాలీగా బయలుదేరి వచ్చి పెడన తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో ఆర్.ఓ.పి. వెంకటరమణకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు.

వ్యయ పరిశీలన రికార్డులు తనిఖీ

విశాలాంధ్ర-పెడన : నియోజకవర్గం ఎక్స్పెండిచర్ అబ్జర్వర్గా నియమితులైన వికాస్ చంద్ర కరోల్ శనివారం పెడన నియోజకవర్గం ఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయనను ఆర్వో పి.వెంకటరమణ సాదరంగా ఆహ్వానించగా కరోల్ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సత్యనారాయణతో కలిసి ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న ఎక్స్పెండిచర్ రికార్డులు అన్నిటిని పరిశీలించారు. అనంతరం ఆయనఎక్స్పెండిచర్ టీం సభ్యులతో సమావేశమై రికార్డులు ఎలా నిర్వహించాలో తెలియజేశారు. తధానంతరం ఆయన వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని స్ట్రాంగ్ రూములను పరిశీలించి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. హౌసింగ్ డీఈ ఆడుసుమిల్లి శ్రీనివాసరావు, కల్పన పాల్గొన్నారు

సీపీఎం అభ్యర్థికి బర్రె లెలిన్ ప్రచారం

విశాలాంధ్ర-గన్నవరం: బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలు శనివారం గన్నవరం నియోజకవర్గం నుంచి సీపీఐ, కాంగ్రెస్, ఇండియా కూటమి బలపర్చిన గన్నవరం నియోజకవర్గం సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు గెలిపించాలని కోరారు ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్రె లెనిన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాదు కోటేశ్వరరావు పాల్గొన్నారు

లయన్స్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా శిబిరం

విశాలాంధ్ర - చల్లపల్లి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ మల్టీపర్పస్ సర్వీస్ సెంటర్లో శనివారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరం జరిగింది. డాక్టర్ వెంకట్రావు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12మందిని శుక్లాల ఆపరేషన్లకు ఎంపికచేశారు. లయన్ క్లబ్ పెద్దలు నర్రా సాయిబాబు తన సతీమణి నర్రా రమాదేవి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆర్థిక సహకారం అందించారు. శిబిరాన్ని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మోపిదేవి వెంకటేశ్వరరావు, రాయపాటి రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు ఏఎస్ఆర్కె.ప్రసాద్లు పర్యవేక్షించారు.

కొనసాగుతున్న అన్నసంతర్పణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 41 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 41 వ శనివారం అడపా వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు అడపా గంగాధరరావు (ఫౌండరీ గంగాధర్) అన్నదానం చేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సిలు బొప్పన బాబు, మద్దెల అజయ్ కుమార్, కొప్పనాతి సాయి బాబు, గుడివాక రామాంజనేయులు, మాదివాడ కుటుంబరావు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

బుద్ధప్రసాద్కు మద్దతుగా అఖిల భారత చిరంజీవి యువత

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గ ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్కు అఖిల భారత చిరంజీవి యువత మద్దతుగా ఉంటుందని, నేటి నుండి ఎన్నికలు అయ్యే వరకు ఎన్నికల ప్రచారంలో తామంతా పాల్గొంటామని అఖిల భారత తెలుగు యువత అధ్యక్షులు రమణం స్వామి నాయుడు అన్నారు. శనివారం గాంధీక్షేత్రంలో ఏర్పాటు చేసిన మెగా అభిమానుల ఆత్మీయ సమావేశంలో రమణం స్వామి నాయుడు మండలి బుద్ధప్రసాద్లు ముఖ్య అతిథులుగా పాల్గొని మెగా అభిమానులతో పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా స్వామి నాయుడు మాట్లాడుతూ మెగా స్టార్ చిరంజీవి అత్యంత ఇష్టపడే వ్యక్తులలో మండలి బుద్ధప్రసాద్ ఒకరని, నేడు అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ను గెలిపించాలనే ఆలోచనలతో చిరంజీవి, నాగేంద్రబాబుల ఆదేశాల ప్రకారం తాము నియోజకవర్గానికి విచ్చేసినట్లు చెప్పారు. బుద్ధప్రసాద్తో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని, అవనిగడ్డ నియోజకవర్గంలో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం బుద్ధప్రసాద్ హయాంలోనే జరిగిందన్నారు. పులిగడ్డ -పెనుమూడి వారధి, ఉల్లిపాలెం, భవానీపురం వారధి, అవనిగడ్డ- విజయవాడ కరకట్ట, సముద్రపు కట్టల అభివృద్ధి, కత్తిపూడి- ఒంగోలు హైవే వంటివి బుద్ధనరపసాద్ చొరవ వలనే పూర్తి అయ్యాయన్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గెలవడం ఎంత ముఖ్యమో అవనిగడ్డ నియోజకవర్గంలో రాజకీయ చాణక్యుడు మండలి బుద్ధప్రసాద్ గెలవడం కూడా అంతే ముఖ్యం అని స్వామి నాయుడు అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా గాజు గ్లాసు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ లను అఖండ మేజారిటీతో గెలిపించాలని కోరారు. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తనకు మద్దతుగా అఖిల భారత చిరంజీవి యువత బృందాన్ని పంపినందుకు పద్మభూషన్, పద్మవిభూషన్ మెగాస్టార్ చిరంజీవికి ముందుగా ధన్యవాదాలు చెప్పారు. మెగాస్టార్ చిరంజీవితో తనకు తన కుటుంబ సభ్యులకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని, అభిమాన సంఘాల వారిని సేవానిరతి వైపు మళ్ళించి, రక్తదాన శిబిరాలు, నేత్రదాన శిబిరాలు ఏర్పాటు చేయించి కోట్ల మంది ప్రజలకు ఉపయోగపడేలా చేసిన మొట్టమొదటి సినీ స్టార్ చిరంజీవి అన్నారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి వాటికి చిరంజీవి ఆలోచన చేస్తే స్వామి నాయుడు దానిని ఆచరణలో పెట్టారన్నారు. ఐ బ్యాంక్ల ద్వారా చిరంజీవి ఎంతో మందికి కంటి చూపు ప్రసాదిస్తే, చీకటి ఆవరించి ఉన్న సమాజంలో వెలుగులు ప్రసరించేందుకు చిరంజీవి సోదరుడు పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చి జనసేన పార్టీ నెలకొల్పారని, అటువంటి వ్యక్తితో కలిసి పనిచేయడం ఆనందదాయకం అన్నారు. నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి రానున్న రోజుల్లో నియోజకవర్గంలో జనసేన పార్టీని గెలిపించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత సభ్యులు, సుగుణ బాబు, ఎల్ శ్యామ్ బాబు, రవీంద్రబాబు, వెంకటరావ్, అనీల్, విష్ణు, కొరియర్ శ్రీను, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బాసు నాంచారయ్య నాయుడు, ఉస్మాన్ షరీఫ్, జనసేన, తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, యాసం చిట్టిబాబు, జనసేన పార్టీ నాయకులు, బిసి నాయకులు చిలకలపూడి పాపారావు, గుడివాక శివరామ్, బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల గిరితో పాటు మోపిదేవి మండల అధ్యక్షులు రత్నగోపాల్ పెద్ద ఎత్తున మెగా అభిమానులు, టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు జిల్లాలో నామమాత్రపు నామినేషన్లు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: కృష్ణా జిల్లాలో నామినేషన్ల స్వీకరణ మూడోరోజు శనివారం మొత్తం 13 నామినేషన్లు దాఖలయ్యాయి. మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి అంబళ్ళ రాజ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, గన్నవరం అసెంబ్లీ స్థానానికి బళ్ళాని హరీష్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, సింహాద్రి రాఘవేంద్రరావు బహుజన సమాజ్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, వల్లభనేని వంశీ మోహన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, వల్లభనేని పంకజశ్రీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, గుడివాడ అసెంబ్లీ స్థానానికి బహుజన్ సమాజ్ పార్టీ తరఫున గుడివాడ బోసు బాబు ఒక సెట్ నామినేషన్, పెడన అసెంబ్లీ స్థానానికి సమ్మెట వెంకన్నబాబు స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు, మచిలీపట్నం అసెంబ్లీ స్థానానికి అరిఫ్ పాషా షేక్ స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు, లక్ష్మీ కిరణ్ కూనప రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్, పామర్రు అసెంబ్లీ స్థానానికి సాలె దినేష్ బాబు జాతీయ జనసేన పార్టీ తరఫున ఒక సెట్ నామినేషన్, పెనమలూరు అసెంబ్లీ స్థానానికి చుక్క ఏడుకొండలు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అవనిగడ్డ నియోజకవర్గానికి ఈరోజు నామినేషన్లు ఏమీ దాఖలు కాలేదు.

కూటమి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర అభివృద్ధికై క్షణం కూడా జగన్ రెడ్డి ఆలోచించలేదని వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. పెట్టుబడులు తెచ్చి, పరిశ్రమలు ఏర్పాటు చేసి, యువతకు ఉద్యోగాలిచ్చి సంపద సృష్టించే నాయకుడు కావాలో.. అరాచకం సృష్టిస్తూ, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడే నాయకులు కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని ఎన్డీయే కూటమి పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్ రాజా, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. శనివారం వీరంకిలాకు లో తెదేపా జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కల మండలం ఐనంపూడి, ముళ్లపూడి, వేల్పూరు, తాడంకి, మంటాడ, కపిలేశ్వరపురం, పమిడిముక్కల, కృష్ణాపురం, చొరగుడిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు, వాటి ద్వారా ఒక్కో కుటుంబానికి కలిగే లబ్ధిని వివరించారు. జగన్ రెడ్డి బటన్ నొక్కుడు పేరుతో చేస్తున్న దగాను వివరించారు. పెట్రోల్ డీజిల్ ధరల బాదుడు, విద్యుత్ ఛార్జీల వాతలు జగన్ రెడ్డి పాలనకు నిలువెత్తు నిదర్శనాలు అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని రోడ్ల కారణంగా వేలాది మంది రోజూ ఆస్పత్రుల్లో చేరుతున్నారన్నారు. చంద్రబాబు రోడ్లు వేసిన రోడ్లే తప్ప.. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి ఒక్క అడుగు రోడ్డేసిన పాపాన పోలేదన్నారు. తాగునీరు, సాగునీరు కూడా ఇవ్వలేని దిక్కుమాలిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉండడం మన దౌర్భాగ్యమన్నారు. చంద్రబాబు అన్న క్యాంటీన్లు పెట్టి పేదల కడుపు నింపితే, జగన్ రెడ్డి ధరలు పెంచి పేదల కడుపు కొడుతున్నాడు. చంద్రబాబు టీచర్లను నియమించి చదువు నేర్పితే.. జగన్ రెడ్డి టీచర్లను మద్యం షాపుల ముందు నిలబెట్టాడు. విద్యా వ్యవస్థను నాశనం చేశాడు. మద్య నిషేధం పేరుతో మహిళల ఓట్లు వేయించుకుని మద్యాన్ని తాకట్టు పెట్టిన దిక్కుమాలిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. ఇలాంటి దుర్మార్గ, దగాకోరు పాలనను అంతమొందించడమే లక్ష్యంగా రేపు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ఓటు వేసే క్షణం ముందైనా.. తమ భవిష్యత్తు కోసం, తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.

జీతాలు అందక ఆందోళనలో కార్మికులు

విశాలాంధ్ర-మచిలీపట్నం: కార్పొరేషన్లో పారిశుద్ధ్య కార్మికులకు నేటి వరకు జీతాలు అందక ఆందోళనలో ఉన్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఆప్కాస్ ద్వారా ప్రతి నెల ఆరవ తేదీ లోపు కార్మికుల బ్యాంక్ ఖాతాలో వారి జీతాలు జమ అయ్యేవి. కానీ మార్చి నెలకు సంబంధించిన జీతాలు ఇప్పటివరకు అందకపోవడంతో వారు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏప్రిల్ మాసంలో ఉగాది, శ్రీరామనవమి పండుగలను వారు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ పండక్కి జీతం పడకపోవడంతో వారు నిరుత్సాహానికి గురైనారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో కార్మికులకు జీతాలు అందినప్పటికీ మచిలీపట్నం కార్పొరేషన్లో అధికారుల నిర్లక్ష్యం వల్ల వేతనాలు పడలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన పారిశుద్ధ్య కార్మికుల జీతాలు అందేలా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

జగన్ను మరోసారి ఆదరించండి: అనిత

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలను అందరికీ అందించిన జగనన్నను మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సోదరీ కత్తుల అనిత హనుమంతపురంలో ఇంటింటా ప్రచారం చేశారు. శనివారం మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలుతో పేదప్రజలు ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో పామర్రు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కైలే అనిల్ కుమార్, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులుగా సింహాద్రి చంద్రశేఖర్ పోటీచేస్తున్నారని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మేజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ, జడ్పీటిసి యేనుగ వెంకట రమణ కుమారి, వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య శొంఠి వెంకటేశ్వరరావు కలపాల రాంబాబు జి.వంశి,బొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు: ఉప్పాల

విశాలాంధ్ర-పెడన : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. ఈ మేరకు పెడనపట్టణం 8 9 సచివాలయాల పరిధిలో 21, 22, 23 వార్డులలో శనివారం కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక స్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు, గడప గడపకు తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మళ్లీ సంక్షేమ పథకాలు అందించాలంటే నన్ను పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బండారు మల్లికార్జునరావు, కౌన్సిలర్లు కొసనం కరుణకుమారి, పిచ్చుక సతీష్, మెట్ల సుబ్రమణ్యం, మెట్ల తనుజ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

విమాన శిఖరానికి విశేష పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : గీతామందిరంలో నూతన విమాన శిఖరములు, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా శనివారం విమాన శిఖరమునకు సుదర్శన చక్రములకు పంచామృతాలతో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త యర్రంశెట్టి శ్రీహరిబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మురుగు కాలవల్లో గుర్రపు డెక్క కాడ తొలగింపు జరిగేనా..?

విశాలాంధ్ర-కూచిపూడి: మరో రెండు నెలల్లో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్ నాటికి మురుగుకాలవలలో అల్లుకుపోయిన గుర్రపు డెక్క, తూటు కాడ తొలగింపు సాధ్యమయ్యేనా అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఖరీఫ్ కాలం నాటి చేదు అనుభవాలు ఈసారి కూడా తప్పవేమోనన్న భయాన్ని రైతులను వెంటాడుతోంది. వేసవికాలంలో జరగాల్సిన తొలగింపు కార్యక్రమం ఇప్పటికీ ప్రారంభంకాకపోవడంతో రైతులకు అనుమానాలు పట్టిపీడిస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తారీఖు నుంచి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) పనులను ప్రారంభించిన ఆ శాఖ అధికారులు భీమనది మురుగు, పంట కాలవలలో మెరక తీయటానికి పనులు ప్రతిపాదించారు. అయితే అదే సమయంలో వ్యవసాయానికి సంబంధించిన తూటుకాడ తొలగింపు పనులపై శ్రద్ధ పెట్టకపోవడంతో రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గత ఖరీఫ్లో మొవ్వ మండలంలోని ఇరవై ఒక్క గ్రామాలలో ఒకటో, రెండో గ్రామాల్లో తప్ప మిగిలిన ప్రాంతాలలో వరినాట్ల సమయంలో, కోతల సమయంలో కూడా ముంపుపాలైనాయి. అప్పట్లో అయినంపూడి, ఉప్పాయికోడు, భీమ నది డ్రైనులలో సకాలంలో గుర్రపు డెక్క, తూటుగాడు తొలగిస్తామని, కాలవల కట్టలు బలపరుస్తామని అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. కానీ అమలులో నేటికీ ఆచరణ కాక కలగానే మిగిలింది. ఈ దశలో వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు తలమునకలై ఉండటంతో ఈ సమస్య మరుగునపడిందన్నది బహిరంగ రహస్యమే!!. జూన్ నెలలో నిర్వహించే ఏరువాక పౌర్ణమి అనంతరం వ్యవసాయ పనులు రైతులు పూర్తిస్థాయిలో ప్రారంభించుకుంటారు. ఈ దశలో పూడికలు, గుర్రపు డెక్క పనులు చేయించకపోతే తిరిగి సమస్య పునరావృతంఅయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని రైతులు భావిస్తున్నారు. దానికి తగ్గట్టు వర్షాలు కూడా అధికంగానే ఉంటాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని సంబంధితఅధికారులు మేజర్, మైనర్ డ్రైనుల లోని తూటు కాడ, గుర్రపు డెక్క మనుష్యులతో కానీ, యాంత్రికరణ ద్వారా కానీ, రసాయనాల ద్వారా కానీ తొలగింపు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

కాంగ్రెస్ అభ్యర్థి వద్దాదికి వామపక్ష నాయకుల మద్దతు

విశాలాంధ్ర - గుడివాడ : ఇండియా కూటమి బలపరిచిన గుడివాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వద్దాది గోవిదరావు (రాజేష్)కు వామపక్ష నాయకులు గూడపాటి ప్రకాష్బాబు, ఆర్సిపి రెడ్డిలు పూర్తి మద్దతు తెలిపారు. శనివారం స్థానిక అంజనేయపేటలోని సిపిఎం కార్యాల యంలో ఇండియా కూటమి నాయకుల సమీక్ష సమావేశం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శిష్టాదత్తాత్రేయులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వద్దాది రాజేష్లు పాల్గొని ఇండియా కూటమిని బలపరిచేందుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మహిళ కార్యదర్శి నిచ్చల, ఐద్వా కార్యదర్శి రజని, నాయకులు రేపాని కొండ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర - గుడివాడ : చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుండి ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం వరకు సుమారు 4వందల సైకిళ్లలతో ర్యాలీని భర్య సుగధ, కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్లతో కలసి చంద్రబాబు పుట్టినరోజు కేక్ కట్ చేసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ చంద్రబాబు పుట్టినరోజును గుడివాడ ప్రజలు గొప్ప రోజుగా సంబరాలు చేసుకుంటునరన్నారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని బతికించేది చంద్రబాబేనన్నారు. రాత్రులు తిరిగి పగలు పడుకొనే గుట్కా నానికు చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి లేదన్నారు. ఈ ర్యాలీలో పట్టణా, రూరల్, నందివాడ గుడ్లవల్లేరు అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటీ సన్యాసిరావు, కొసరాజు బాపయ్యచౌదరి, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, బిజెపి కన్వీనర్ దావులూరు సురేంద్రబాబు, బిజెపి అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

విజయవంతమైన కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం కానూరులో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ల ప్రక్రియ విజయవంతమైందని సమితి కన్వీనర్ పోతుకుచి ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆశయంతో డాక్టర్ స్వామి, డాక్టర్ భానుమూర్తిల ఆధ్వర్యంలో గతంలో నిర్ధారించిన నలుగురికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించామని, వారిలో ఒకరికి హెపటైటిస్ వ్యాధి ఉండటంతో డాక్టర్లు రెండు చేతులకు గ్లౌజ్ వేసుకుని ఆపరేషన్ చేశారని అన్నారు. సేవాదళ సభ్యురాలు ఎం.అనురాధ మాట్లాడుతూ డాక్టర్లకు, ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లకు, స్వామివారి అనుగ్రహ కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు పామర్రు టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా అధ్యక్షతన శనివారం కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయంగా ఎంతో అపార అనుభవం కలిగిన చంద్రబాబును మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని గెలిపించి ముఖ్యమంత్రిగా చేయటానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాడిచెట్టి నరేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, నాయకులు రాజులపాటి శ్రీనివాస్, పరస సుబ్రహ్మణ్యం, చాట్ల చిన్న రమేష్, గోవా వేణు, పొనుగంటి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చల్లపల్లి: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను శనివారం చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుట్టినరోజు కేక్ను కట్చేశారు. మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, పార్టీ నేతలు మోర్ల ప్రసాద్, నిడమానూరి దిలీప్ కుమార్, షేక్ నబీఘోరీ, రావి చిట్టి, పరిశె మౌళి, కొడాలి మురళి, కోట సత్యనారాయణ, తాతా ప్రదీప్, అనగాని నాగేశ్వరరావు, బెల్లంకొండ అర్జునరావు, మేడికొండ విజయ్, రావి రాజేశ్వరరావు, షేక్ సిలార్, కస్తూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు. వార్డు సభ్యుడు షేక్ సిలార్ ఆధ్వర్యంలో మసీదు సెంటరులో చంద్రబాబు పుట్టినరోజు వేడుక జరిగింది.

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. మాజీ ఉపసభాపతి కూటమి జనసేన అవనిగడ్డ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ తన నివాసంలో చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అవనిగడ్డ నేరేళ్ళపాలెం లోని బస్స్టాప్ వద్ద అంబేద్కర్, జగ్గజీవన్రావు విగ్రహాల వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అవనిగడ్డ 4 వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని కోట సాయి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని షిరిడి సాయి అన్నప్రసాద నిర్వాహకులు చిట్టా ప్రసాద్ చేతుల మీదుగా వృద్ధులకు, వికలాంగులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కర్రా సుధాకర్, మండలి రాంమోహన్రావు, ఉపసర్పంచ్ అడపా శ్రీను,అన్నపరెడ్డి లక్ష్మణ, మురాద్, బడే సుబ్బారావు, దాసినేని శ్రీనివాసరావు, అడపా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): రాష్ట్రమంతా చంద్రబాబు పుట్టినరోజు ఘనంగా నిర్వహిస్తున్నారని టీడీపీ నేతలు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరా అన్నారు. శనివారం పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టుచేస్తే భారతదేశంలో కాకుండా విదేశాల్లో కూడా నిరసన తెలియజేశారని గుర్తు చేశారు. ప్రచారానికి వెళుతుంటే చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందన్నారు.

విశాలాంధ్ర-కంచికచర్ల: జాతీయ టీడీపీ నాయకులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను కంచికచర్ల పట్టణంలో గల అరుంధతి కాలనీలో తెదేపా నాయకులు శేషకనకరత్నం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా నియోజక వర్గ పరిశీలకులు వనపర్తి శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శేషంకనరత్నం, శేషం ముత్తయ్య, నగరికంటి ఏసోబు, కొండూరు శరత్ కుమార్, గొర్రెపాటి గాంధీ, మాదుగుల నాగేశ్వరరావు, శేషం ఏలియా, శేషం ప్రభాకర్ రావు, దుప్పలపూడి స్టీవ్, కీసర బాబు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం, చీరల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (సింగ్‌నగర్): వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు కేవీ భాస్కరరావు కుమారుడు భాను వెంకట సుబ్బారావు కోడలు గృహలక్ష్మిల పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో వాంబే కాలనీలోని అమ్మ ప్రేమ ఆదరణ ఆశ్రమంలో శనివారం వృద్ధులకు చీరలు పళ్లు పంచి వారికి భోజనాలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ తమ కుటుంబంలో ఎవరి పుట్టినరోజు పెళ్లిరోజులు వచ్చిన ఆడంబరాలు చేయకుండా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరంగా ఉంటుందని అన్నారు. మానవసేవే మాధవసేవని ఈ సేవా కార్యక్రమం ద్వారా వృద్ధులంతా సంతోషంగా దంపతులను ఆశీర్వదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీ నిర్మల, జయలక్ష్మి, దేవి కుమారి, చైత్ర, మనస్విని, యశ్విన్, యశ్విక పాల్గొన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్‌గా శుభం నోఖ్వాల్

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా ఐఏఎస్ 2023 బ్యాచ్‌కు చెందిన శుభం నోఖ్వాల్ కలెక్టరు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిష్పక్షపాతంగా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లను డిల్లీరావు నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కార్యకలాపాలు, ఫిర్యాదుల నిర్వహణ వ్యవస్థ, రిపోర్టింగ్ నిర్వహణ వ్యవస్థ, ఎన్నికల అధికారులకు సిబ్బందికి శిక్షణ, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం తదితరాలపై కలెక్టరు మార్గనిర్దేశం చేశారు.

గురుకులాల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో మిగిలిన సీట్లకు ఈ నెల 22, 23 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల సమన్వయ అధికారి బి.సుమిత్రా దేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో చేరేందుకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్షలో మెరిట్ ప్రకారం ఇప్పటికే మొదటి జాబితాలో సీట్లు కేటాయించగా మిగిలిన సీట్లకు బాలురుకు ఈ నెల 22న పామర్రులోని గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా బాలికలకు ఈ నెల 23న వీరవనేనిగూడెంలోని గురుకుల పాఠశాల, కళాశాలలో కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రాతిపదికన నిర్వహించే కౌన్సెలింగ్‌కు మెరిట్ జాబితా ప్రకారం విద్యార్థులకు మొబైల్ మెసేజ్ ద్వారా సమాచారమిచ్చినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే కౌన్సెలింగ్‌కు ఉదయం 9 గంటలకల్లా హాజరు కావాలని.. పూర్తిసమాచారానికి బాలికలు 9704550069, బాలురు 7032703753 నంబరులో సంప్రదించాలని సుమిత్రా దేవి సూచించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల అగ్నిమాపకదళం ఆధ్వర్యంలో 14వ తేదీ నుంచి ప్రారంభమైన వారోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. కంచికచర్ల రాజ్యలక్ష్మి గ్యాస్ కంపెనీ వద్ద అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాద జరిగితే తీసుకోవలసి జాగ్రత్తలు పై అవ గాహన కల్పించారు. అనంతరం, కంచికచర్ల అగ్నిమాపక కేంద్రం వద్ద శనివారం నాడు స్థానిక అగ్నిమాపక అధికారి టి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి పలువురు ప్రజలు, షాపు యజమానులు, మహిళలు హాజరైనారు. ఈ సందర్భంగా వచ్చిన వారికి అగ్నిమాపక పరికరాలను చూపించి, హటాత్తు గా మంటలు చేలరేగితే తక్షణమే దానిని ఏవిధంగా అర్పాలో మహిళలతోనే చేసి చూపించారు. అక్కడ ఉన్న అగ్ని మాపక పరికరాలు వాటిగురించి వివరించారు. అనంతరం "ఆస్మాలైట్", గ్యాస్ ప్రమాదములను గురించి "డెమో" చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ టి. శ్రీనివాసరావు మరియు బి. సంజయ్ వర్మ, జి. రాజశేఖర్, బి.శ్రీను, ఎం అశోక్, షేక్ తాజుద్దీన్, షేక్ సుభానీ, జి జీవన్, శీలం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న 'మండలి'

విశాలాంధ్ర అవనిగడ్డ : ఇంటింటి ప్రచారంలో జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ దూసుకుపోతున్నారు. నియోజకవర్గ కూటమి జనసేన అభ్యర్థిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేరు ఖరారు చేసిన నాటి నుండి రోజు రోజుకి ప్రజల్లో ఆదరణ పెరుగుతూ వైసిపి నుండి భారీగా జనసేన తెలుగుదేశం పార్టీల్లోకి వలస వస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం 4 వ వార్డులో అవనిగడ్డ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కూటమి అధికారం చేపడితే అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ, మచిలీపట్నం పార్లమెంట్ కూటమి జనసేన అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ కూటమి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్‌లకు గాజు గ్లాసుగుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకటగిరి, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, లంకమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ చైర్మన్ అన్నపరెడ్డి రామదాసు, బచ్చు రఘునాథ్, మాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీనివాసరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మూడో రోజు 23 నామినేషన్లు దాఖలు: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: నామినేషన్ల దాఖలు ప్రక్రియలో భాగంగా జిల్లాలో మూడవ రోజు శనివారం మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని, ఇందులో విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒకరు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 22 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్వతంత్ర అభ్యర్థిగా మద్దినేని అనిల్ కుమార్ ఒక సెట్ నామినేషన్‌ను సమర్పించారన్నారు. విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా పరసా సురేష్ కుమార్, తెలుగు రాజాధికార సమితి పార్టీ అభ్యర్థిగా జగదీష్ రామచంద్రరావు, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నక్కల సాయిబాబు, స్వతంత్ర అభ్యర్థులుగా బొబ్బిలి లక్ష్మి, షేక్ రబ్బాని ఒక్కొక్క సెట్టు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా కొణిజేటి ఆదినారాయణ, మన్నం రాజశేఖర్, బొప్పన గాంధీలు ఒక్కొక్క సెట్టు నామినేషన్లు దాఖలు చేయగా, తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా బోండా ఉమామహేశ్వరరావు, సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా పార్టీకి చెందిన ఎల్ హిమ వద్వతి, జై భారత్ నేషనల్ పార్టీకి చెందిన శ్రీధర ధక్షిణా మూర్తి, నవరగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మలపోగు ప్రశాంత్ కుమార్ ఒకోక్క సెట్టు నామినేషన్లు దాఖలు చేశారు. విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి ఫిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా చెందిన గొట్లూరి శివనాగలక్ష్మి, జై భారత్ నేషనల్ పార్టీకి చెందిన యనుమల మురళి కృష్ణ నాయుడు, ఒకోక్క సెట్టు నామినేషన్లు దాఖలు చేశారని నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జల్ధి అనిల్ కుమార్ మూడు సెట్ల నామినేషన్లు ధాఖలు చేయడం జరిగిందన్నారు. మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి వైసీపీకి చెందిన సర్నాల తిరుపతిరావు, రెండు సెట్ల నామినేషన్లలను, నవంరగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుడిస రాంబాబు, తెలుగు రాజాధికార సమితి పార్టీ అభ్యర్థిగా చింతమల నవీన్ అబేద్కర్ ఒక్కొక్క సెట్టు నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందన్నారు. నందిగామ అసెంబ్లీ నియోజకవర్గంకి జై భీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా బెజవాడ గోపి ఒక సెట్టు నామినేషన్, తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గానికి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిలుగా లక్కెపోగు వందన్‌కుమార్, గంగవరపు శామ్యూల్ దేవసహాయం, స్వంతంత్ర అభ్యర్థిగా లాము ప్రసన్న కుమార్ ఒక్కోక్క సెట్టు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో శనివారం అభ్యర్థులెవరూ నామినేషన్లు దాఖలు చేయలేదని ఆయన తెలిపారు.

అధికారంలోకి వస్తే రూ.4 వేల పింఛన్ : సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ: ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే 4వేల రూపాయలు పింఛన్ అందజేస్తామని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య శనివారం అన్నారు. ప్రతి వర్గం గురించి ఆలోచించే వ్యక్తి చంద్రబాబు అని, మంచి సంక్షేమ పథకాలతో ఆయన మనకు అండగా నిలుస్తారని అన్నారు. నందిగామ పట్టణం 18వ వార్డులో టీడీపీ-జనసేన-బీజేపీ నేతలతో కలసి ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి అంటే సరైన నాయకుడు అవసరమన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటడం వల్ల కార్మికులే అధికంగా ఇబ్బంది పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం కల్తీ మద్యం తీసుకొచ్చి పేదల జీవితంతో ఆడుకుంటోంది. లక్షల మంది రోజువారి కార్మికులు గత ఐదేళ్లగా ఉపాధి అవకాశాలు లేక కష్టపడుతున్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో ఇరవై లక్షల మంది రోజు వారి కూలీలకి ఉపాధి కల్పించింది. ఈ ఐదేళ్ల కాలంలో 13,500 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. త్వరలో మన ప్రభుత్వం వస్తుంది.' అని అన్నారు. నియోజకవర్గంలో మొండితో వసూల్ బ్రదర్స్ దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే సమయంలో పలువురు మహిళలు వైసీపీ పాలనలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను, పడుతున్న కష్టాల గురించి చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వంలో ఉపాధి లేక కష్టాలు పడుతున్నామని సౌమ్యకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రన్న పాలనే శరణ్యం: శ్రీరాం తాతయ్య

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పెనుగంచిప్రోలు మండలంలో వెల్దుర్తిపాడు, గుమ్మడిదుర్రు గ్రామాలలో టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి..ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి శ్రీరాం తాతయ్య పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక నియంత పాలనలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో కళ్ళారా చూస్తున్నాం. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే కాక ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితిని కల్పించారన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడగలిగేది చంద్రబాబు నాయుడు విజనరీ మాత్రమేనన్నారు. అందుకని రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈరోజు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాద్ (చిన్ని)ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, బిజెపి నాయకులు అన్నెపాగ ప్రఫుల్లా శ్రీకాంత్, జనసేన పార్టీ నాయకులు బాడిశ మురళీకృష్ణ మరియు గ్రామాల తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత పుస్తకాల పండుగ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: ఎక్కడా లేని విధంగా నిరంతరాయంగా గత ఎనిమిది సంవత్సరాలుగా ఉచిత పుస్తక పంపిణీ ద్వారా వేలాదిమందికి పుస్తక విజ్ఞానాన్ని పంచుతున్న ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం వారి సేవలు అపురూపమైనవని బెంగళూరులోని మనసు ఫౌండేషన్ స్థాపకులు మన్నెం వెంకట రాయుడు అన్నారు పుస్తక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పటమట సర్వోత్తమ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత పుస్తక పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము చదివిన పుస్తకాలు గ్రంథాలయాలు ద్వారా ఉచితంగా అందించాలని పౌరులకు అవగాహన రావటం గొప్ప విషయం అన్నారు. ఎన్నో అపురూపమైన ఎక్కడా లభించని పుస్తకాలు ఉచితంగా అందించటం అపూర్వమన్నారు. ఇంతటి పుస్తక సమారాధనను తాను ప్రారంభించడం సంతోషంగా ఉన్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ పుస్తక ప్రదర్శన ద్వారా రెండు లక్షలకు పైగా పుస్తకాలు ఉచితంగా అందించామని ఇది తమకు గొప్ప ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఇందులో సాధారణ, వివిధ శాస్త్ర, పోటీ పరీక్షల గ్రంథాలు, పదవ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన వివిధ విద్యాసంస్థల స్టడీ మెటీరియల్స్ తో కలిపి దాదాపు 35 వేలకు పైగా పుస్తకాలు ఉన్నాయని వాటిని శని, ఆదివారల్లో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా రచయితల సంఘ అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జీవీ పూర్ణచంద్, అశోక్ బుక్ సెంటర్ అధినేత డి అశోక్ కుమార్, రామమోహన్ గ్రంథాలయం కార్యదర్శి వి కేశవరావు, వివిధ కళాశాలల లక్ష్యపకులు సాహితీ ప్రముఖులు, విద్యార్థులు పుస్తక ప్రియులు పాల్గొన్నారు.

మాదిగల సమస్యలు పరిష్కరిస్తాం: సుజనా చౌదరి

విశాలాంధ్ర - విజయవాడ(చిట్టినగర్): అధికారంలోకి రాగానే మాదిగలకు ఎన్డీఏ న్యాయం చేస్తుందని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. మాదిగల సంక్షేమానికి ప్రధాని మోదీ, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కట్టుబడి ఉన్నారని చెప్పారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మాదిగలకు అన్ని రంగాల్లోనూ అధిక ప్రాధాన్యం ఇచ్చారని, వారి సంక్షేమానికి కృషి చేశారని సుజనా చౌదరి అన్నారు. చిట్టినగర్ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఎంఆర్ పీఎస్ నాయకులు పల్లె పోగు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశానికి సుజనా చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీలో టీడీపీ-బీజేపీ-జనసేనప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉప కులాలకు రిజర్వేషన్ ఫలితాలు అందేలా చేయడం కోసం ఎస్సీ వర్గీకరణ జరపాలని ఎం.ఆర్.పి.ఎస్. గత మూడు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తోందని ఈ పోరాటాలకు ఎన్డీఏ కూటమి అండగా ఉందని సుజనా చౌదరి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ మాదిగలు ఐక్యంగా ఉండి కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ వర్గీకరణ జరగాలన్నా, అందరికీ సమాన అవకాశాలతో పాటు ఏపీ అభివృద్ధి చెందాలన్నా ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మానికొండ శ్రీధర్ మాట్లాడుతూ మాదిగలకు ఎస్సీ వర్గీకరణ రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి మాదిగల సంక్షేమానికి సుజనా చౌదరి అండగా ఉండాలన్నారు. పల్లె పోగు ప్రసాద్ మాట్లాడుతూ మాదిగల సమస్యలను విస్మరించిన వైసీపీని ఏపీ నుంచి తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు, బాడిత శంకర్, అమ్మిశెట్టి వాసు, ఎమ్మెస్ బేగ్, కన్నా రజిని, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటి వరకు పశ్చిమలో ఆరు నామినేషన్లు: ఆర్వో

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమలో ఇప్పటి వరకు ఆరు నామినేషన్లు వేశారని పశ్చిమ ఆర్వో కిరణ్మయి అన్నారు. శనివారం ఉదయం ఆర్వో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13వ తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 253 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈనెల 21 ఆదివారం సెలవు దినం కావడంతో నామినేషన్లు స్వీకరించబడవని చెప్పారు. సోమవారం నుండి నామినేషన్లు యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు . ఈనెల 25 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకస్తారని తెలిపారు. 26వతేదీ నుండి స్క్రూటీని జరుగుతుందని, నామినేషన్ స్వీకరణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు వారితోపాటు నలుగురు మాత్రమే రావాలని కోరారు. ఇప్పటివరకు ప్రధాన పార్టీ అభ్యర్థులు నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.

మధ్యాహ్నం మరో ఐదు నామినేషన్లు : విజయవాడ పశ్చిమ నియోజకర్గానికి మరో ఐదు నామినేషన్లు వేశారు. అందులో జై భీమ్ రామ్ భారత్ పార్టీ అభ్యర్థి పరసా సురేష్‌కుమార్, మరో నాలుగురు ఇండిపెండింగ్‌లు నామినేషన్లు వేశాం

రాజమండ్రి జైల్లో జనసేన పార్టీని చంద్రబాబుకు అమ్మేశారు..

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాజమండ్రి జైలులో పవన్ పార్టీని చంద్రబాబుకు అమ్మేశాడని వైసీపీ నాయకులు పోతిన మహేష్ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ జెండా ఏజెండా ఏంటో చెప్పాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం కోసంమే పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించారన్నారు. కాపు యువతను, వీర మహిళలను, జనసైనికులను టీడీపీకీ జెండా కూలీలుగా మార్చారని ఆరోపించారు. ఉమ్మడి పది జిల్లాలో జనసేన పార్టీ లేదని, పవన్‌ను నమ్ముకున్న వారు జెండా కూలీలుగా మార్చి ప్యాకెజీ తీసుకున్నారన్నారు. రాజమండ్రి జైలులో చంద్రబాబును కలిసాక, ఎక్కడక్కడ ఆస్తులు కొనుగోలు చేశారో పవన్ కళ్యాణ్ ప్రజలకు చెప్పాలన్నారు. చంద్రబాబుతో ములాఖాత్ అయ్యాక పార్టీని తాకట్టు పెట్టారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆస్తులు వివరాలు బయట పెట్టకపోతే తాను బయట పెడతానని అన్నారు. జనసేన పార్టీ కార్యాలయం కొనడానికి డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయని, పార్టీ కోసం ఫండ్ సేకరించిన వివరాలు తెలియజేయాలన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా సేకరించిన నిధులు వివరాలు తెలియజేయాలన్నారు. ఎన్నారైలు ఇచ్చిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. హరిహర వీరమల్లు చిత్రం నిర్మాత ఎవ్వరో, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చడం కోసం హరిహరవీరమల్లు సినిమా అడ్డం పెట్టుకున్నారన్నారు. పవన్ కళ్యాణ్ పై ప్రముఖ నిర్మాత దిల్‌రాజు అదాయపన్ను శాఖకు ఫిర్యాదు చేశారన్నారు. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ గురించి ఏరోజైనా పవన్ కళ్యాణ్ నాలుగు మంచి మాటలు చెప్పారా, మీ కుటుంబంలో బ్రాండ్ అంటే అల్లు అర్జున్ మాత్రమే అన్నారు. నమ్ముకున్న వారికి న్యాయం చేసే వ్యక్తి అల్లు అర్జునే అన్నారు. నమ్మిన వారిని మోసం చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్. చినిగిన లుంగీ, విరిగిన కర్ర, నాలుగు రంగులు పూసుకొని అల్లు అర్జున్ బ్రాండ్ క్రియేట్ చేశారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే జనసేన పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల ముందే జనసేన పార్టీని విలీనం చేశారని, నాదెండ్ల మనోహర్ కష్టపడకుండా రాజకీయాలను అడ్డం పెట్టుకొని డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. నాదెండ్ల మనోహర్ రూ.10కోట్ల ఖర్చు పెట్టి స్పోర్ట్స్ కార్ కొనుగోలు చేశారన్నారు.

పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత పోతిన మహేష్ ఫైర్

ప్రత్యేక హోదా ఇతర సమస్యలపై జన చైతన్య యాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నవ్యాంధ్రకు ప్రత్యేక హెూదాతో పాటు ప్రజా ఎజెండాను చాటుతూ ఈనెల 14 నుండి మే 5 వరకు నెల్లూరు నుండి శ్రీకాకుళం దాకా జన చైతన్య యాత్ర చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలుగు రాష్ట్రాల అధ్యక్షురాలు విమలక్క తెలిపారు శనివారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆధారంగా సాక్షాత్తు పార్లమెంటులో హామీ ఇచ్చిన ప్రత్యేక హెూదా అటకెక్కించారు. ఇతర విభజన హామీలను విశ్వరించి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అన్యాయం చేశారని విమర్శించారు ఇటువంటి పరిస్థితుల్లో పార్లమెంటుకు 18వ దఫా, నవ్యాంధ్రకు మూడవ దఫా ఎన్నికలు జరుగుతున్న సమయంలో కొన్ని పార్టీలు మినహా ప్రధాన ప్రత్యర్థి పార్టీలు దీనిపైన కేంద్రీకరించడమే లేదు. పదేళ్లయినా రాజధాని అనిశ్చితి కొనసాగుతున్నది. విశాఖ రైల్వే జోన్ రావాల్సిన సమయంలో, ఆంధ్రుల హక్కుగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీరణ ఉరికంబం మీద నిలబడి ఉన్నది. పోలవరం నిర్వాసితులైన ఆదివాసుల కన్నీళ్ళతో తప్ప, నీళ్లతో నిండిన వరదాయినిగా ఎప్పుడవుతున్నదని అంతుచిక్కడం లేదు. రాయలసీమ-ఉత్తరాంధ్రలకు బుందేల?ండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ జాడలేదు. అడవులు, కొండలు, తీర ప్రాంతాలు, సస్య శ్యామలమైన నెలలో అనే తేడా లేకుండా ఆదాని-అంబానీ లాంటి కార్పోరేట్ల పరం అవుతూనే ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో జరుగుతున్న ఎన్నికల్లో అసలైన ప్రజా ఎజెండా పక్కదారి పడుతున్నది. కుల-మత-ప్రాంతీయ భావోద్వేగాలతో ధనం-మద్యం ప్రవాహాలతో ఎన్నికలు అవినీతిమయమైనాయి. అందుకే నిజమైన ప్రజాస్వామ్యం అంటే ప్రశ్నించే హక్కు-బలమైన ప్రతిపక్షం ఉండాలన్న సామాజిక విప్లవకారుడు డాక్టర్ బాబాసాహెబ్ స్ఫూర్తిని అందుకుని ఆయన 133వ జయంతి రోజున నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని కండలేరు నిర్వాసిత గ్రామమైన తానంచర్ల నుండి జన చైతన్య యాత్రను ప్రారంభిస్తున్నాము. 21 రోజులపాటు సాగే ఈ బస్సు యాత్ర వివిధ సమస్యలు, లేవనెత్తుతూ, చారిత్రిక ప్రాంతాలు సందర్శిస్తూ మహెూపాధ్యాయులు శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతకర్త అయిన కారల్ మార్క్స్ 206వ జయంతి రోజున శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడు గ్రామానికి చేరి ముగుస్తుంది. ప్రజా ప్రతిపక్షంగా మేము చేస్తున్న ఈ ప్రజా కార్యక్రమాన్ని ఆహ్వానిస్తూ తమ సంఘీభావం ప్రకటించాలని భావసారూప్యత కలిగిన సంఘాలకు, దళిత ఉద్యమకారులకు, ప్రజాస్వామిక వాదులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో వ్యవస్థీకృతమైన అవినీతిని ప్రశ్నిస్తూ ఎన్నికల్లో పోటీ పడుతున్న పార్టీలను ప్రజా సమస్యలపై నిలదీస్తూ తక్షణం ఆంధ్రప్రదేశ్ కు స్పెషల్ స్టేటస్ పై పార్టీలన్నీ హామీ పడాలని కోరుతూ జరుగుతున్న జనచైతన్య యాత్రకు చేయూతనివ్వమని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు వై కోటేశ్వరరావు (వైకె), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కరీం భాషా, క్రిష్ణబి.రమేష, సింగోతి నాగేంద్ర రావు,కొండా, దుర్గారావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I Solanki Narendra Sankesh Kumar (Old Name), S/o. Narendra Kumar R/O- D.No:27-16-106, Flat No. 203, Besant Road, Krishna Sai Uppuluri Hights, Vijayawada, NTR Dt.,520002. I Changed My Name **Sankesh Kumar (New Name)** Hence forth I will be known as **SANKESH KUMAR**

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

24న మరకత శివలింగ వాయు ప్రతిష్ఠ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ఆంధ్ర షిరిడి క్షేత్రంగా వెలుగొందుతున్న ముత్యాలంపాడు శ్రీ షిరిడి సాయి మందిరంలో శ్రీ భవానీ శంకర మరకత శివలింగ వాయు ప్రతిష్ఠ ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 10:43 గంటలకు జరుగుతుందని మందిర గౌరవాధ్యక్షులు డాక్టర్ పి గౌతమ్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం షిరిడి సాయి మందిరాన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24వ తేదీ ప్రతిష్ఠ మహెూత్సవానికి 22వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. త్రయాహ్నిక దీక్షతో శివలింగ వాయు ప్రతిష్ఠ జరుగుతుందని తెలిపారు. మరకత శివలింగం దాత లక్ష్మణరెడ్డి, మణి దంపతులతో ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పరమేశ్వరుని భక్తులు స్పర్శ దర్శనం చేసుకోవచ్చని, స్వయంగా అభిషేకించుకోవచ్చని తెలిపారు. మరకత శివలింగ దాత డి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ పరమేశ్వరుని స్వయంగా ప్రతిష్ఠించటం తన గత జన్మ సుకృతమని శివకేశవ స్వరూపమైన సమర్థ సద్గురువు షిరిడి సాయి మందిరంలో శివలింగ ప్రతిష్ఠను చేయటం మహాద్భాగ్యమన్నారు. విలేకరుల సమావేశంలో మందిర కమిటీ కోశాధికారి మందలపర్తి సత్య శ్రీహరి మాట్లాడుతూ శివుడు గొప్ప సాధకుడని, త్యాగి అని, ఆది మద్యాంతరహితుడైన శివుని పూజించటం గ్రహదోష నివారణ కూడా జరుగుతుందని తెలిపారు. శ్రీనివాసరావు, రమేష్, సైదులు, సునీత తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల నేత సుధాకర్‌కు నివాళి

విశాలాంధ్ర-విజయవాడ: సిమెంటు ఫ్యాక్టరీ కార్మిక హక్కుల సాధనలో తుద కంటూ పోరాడి అశువులు బాసిన అమరజీవి కంటె పూడి సుధాకర్ చిరస్మరణీయుడని మాజీ కార్పొరేటర్ బుట్టి రాయప్ప నివాళులర్పించారు. సీపీఐ నాయకులు, సిమెంటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటెపూడి సుధాకర్ 34వ వర్ధంతి సందర్భంగా స్థానిక 34వ డివిజన్‌లోని ఆయన స్మారక స్థూపం వద్ద జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో సుధాకర్ స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాయప్ప మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగాశ్రమదోపిడీకి గురవుతున్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులను సమీ కరించి రాష్ట్ర ఫెడరేషన్ ఏర్పాటు చేసి అధిక వేతనాల సాధనకై అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు పూర్ణనందంపేట, బాప్టిస్టు పాలెం, పెజ్జోనిపేట, కేదారేశ్వరపేట అయోధ్యనగర్, బుడమేరు ప్రాంతాల వరకు నాటి కార్పొరేటర్ కె.సుబ్బరా జుతో కలిసి కమ్యూనిస్టు పార్టీని బలమైన ఉద్యమంగా తీర్చిదిద్దిన నాయకుడు కంటెపూడి అని కొనియాడారు. తరువాత కాలంలో ఈ ప్రాంతాలలో కమ్యూనిస్టు కార్పొరేటర్లుగా అనేక మంది గెలుపొందటానికి నాటి నాయకులు కృషిని వివరించారు. ప్రస్తుతం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు గెలుపుకు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు రాయప్ప ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 34వ డివిజన్ కార్యదర్శి కాళ్ళ చిన్నప్ప, కాటుమాల జోసెఫ్, బి.ప్రసాద్, సీహెచ్ మారయ్య, బి.రమేష్, కాళ్ళ ప్రకాశరావు, కె.కోమల్, శ్రీకాంత్, టింకులు, భాషా తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ రావాలంటే మళ్లీ జగన్‌నే గెలిపించుకోవాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: మనకు ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చే ప్రభుత్వం కావాలా, కార్యాలయాలు చుట్టూ తిరిగి పెన్షన్ తెచ్చుకొనే ప్రభుత్వం కావాలా అని ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజు రమణి అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని విజయాన్ని కాంక్షిస్తూ వసంత కాలనీ ఫైర్ స్టేషన్ బజారులో శనివారం ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు లతో కలిసి ప్రతి గడప గడపకు వెళ్లి మనకు మరళా ఈ సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాలన్న అవ్వా తాత లకు తెల్లవారుజామున పెన్షన్ అందాలన్న మరలా మన జగనన్న ప్రభుత్వం రావాలని, జగనన్న ప్రభుత్వం రావాలంటే మన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ను తిరిగి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు కంచికచర్ల పట్టణానికి ఎన్నో కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మీ పవిత్రమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తు పైన వేసి నందిగామ నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేసి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన రావు, పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని కి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజు రమణి, సొసైటీ ఛైర్పర్సన్ కాలవ పెద్ద బాబు, గ్రంధి ఆదిత్య, మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాదుగుల శంకర్ ఎంపిటిసి సభ్యులు మాదుగుల మధు, మాజీ ఎంపిటిసి సభ్యులు వేల్పుల శ్రీనివాసరావు, అమర్లపూడి యోహాను, అమర్లపూడి వెంకట్రావు, శేషం వాసు, అనుమల వాసు, పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటుస్నూ కృష్ణాజిల్లా, విజయవాడ వాస్తవ్యులైన సీలిశెట్టి వెస్నకేశవులు గారి కుమార్తున్నూ అయిన సీలిశెట్టి జయప్రసాద రావుగారి సంజాయిషీ పొంది అందరికిని తెలియజేయునది.

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ఉంద్రాజవరం వాస్తవ్యులున్నూ ప్రస్తుతం విజయవాడ కాపురస్తురాలైన సున్నా వాసుదేవరావు గారి భార్య రమాదేవిగారు, తన స్వార్జితపు స్త్రీ ధనముతో విజయవాడ వాస్తవ్యులైన కూర్మాల వెంకట రమణ గారి నుండి క్రయము పొంది వారితో 24-01-2024 తేదిన విక్రయ దస్తావేజు వ్రాయించుకొని, సదరు విక్రయ దస్తావేజును విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1716/24 నెంబరు దస్తావేజుగా రిజిష్టరు చేయించుకొని, ఆ తదాది తన యొక్క సర్వ సంపూర్ణ నిర్వివాద హక్కు భుక్తములతో అనుభవించుచు మా క్లయింటుకు విక్రయించుటకు ఖరారుపడి వారి నుండి అడ్వాన్స్ క్రయ ప్రతిఫలమును కూడా తీసుకుని యుండిరి. ప్రస్తుతము మా క్లయింటు సదరు వారికి బ్యాలెన్స్ క్రయ ప్రతిఫలమును చెల్లించి రిజిష్టరు విక్రయ దస్తావేజును పొందుటకు సిద్ధముగా వుండిరనియు, సదరు క్రయము గురించి ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలు వున్నను, షెడ్యూలు ఆస్తిపై తనఖా, విక్రయ ఎగ్రిమెంటు, లీజు ఇంజక్షన్, జప్తు, జాయింటు భాగలబ్ధ తగాయిదా, మహోవర్తి వగైరా చెల్లదగిన క్లయిములున్నను సదరు ఆక్షేపణలను క్లయిములను ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా వ్రాత పూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా మాకు తెలియపర్చవలెననియు అ దర్శిలా వచ్చే క్లయిములు ఆక్షేపణలు మా క్లయింటును ఎంత మాత్రము బైండు చేయ జాలవనియు ఇందు మూలముగా అందరికినీ తెలియపర్చడమైనది.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లో గల ఆర్.యస్. నెం. 17/1, ప్లాటు నెం. 4066, బ్లాక్ నెం. 140, డోర్ నెం. 43-140-1/11, మున్సిపల్ అసెస్మెంటు నెం. 1073055518 దాఖలా ఈ దిగువ స్థలమునకు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 4067 దాఖలా ఆస్తి; దక్షిణం: ప్లాట్ నెం. 4071 దాఖలా ఆస్తి; పడమర: ప్లాట్ నెం. 4065 దాఖలా ఆస్తి; ఉత్తరం: మున్సిపల్ రోడ్డు.

పై నాలుగు హద్దుల మధ్యస్థమైన 66.50 చ॥గ॥ల స్థిరాస్తి స్థలము అందలి ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగు సమస్త ఈజిమెంట్ హక్కులతో సహా.

ఇట్లు

సి.హెచ్. దామోదర రావు, శ్రీమతి పి. రేఖ, జె.వి. శ్రీనివాస్, నందిపాటి విఠల్ కుమార్, న్యాయవాదులు, డో.నెం. 11-11-8, వట్టూరివారి వీధి, విజయవాడ-1 ✆ 9393999545